B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 243 | శుక్రవారం | 18-09-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..

రంగంలోకి రెవెన్యూ అధికారులు

2

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక

2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు..

కేసీఆర్ భూములపై పాంగులేటి సంచలన ప్రశ్నలు

- 2004 అఫిడవిట్‌లో కేసీఆర్‌కు భూమి లేదన్న పాంగులేటి
- ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారన్న బీఆర్ఎస్ వాదనపై కౌంటర్

2

- ఎన్నికల అఫిడవిట్లలో ఆస్తుల పెరుగుదల కనిపిస్తోందన్న మంత్రి
- బీఆర్ఎస్ పాలనలో ఆస్తులు ఎలా పెరిగాయని నిలదీత



విచారణకు సిద్ధం

- కేసీఆర్,కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..తీవ్రంగా స్పందించిన కేటీఆర్
- కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం
- మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలేనని స్పష్టం

2

- పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన
- మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

మన ప్రజాపక్షం,హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ



అన్యాయాన్ని ఎదురించడం తెలంగాణ గడ్డ స్వభావం

సెప్టెంబరు 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.



మన ప్రజాపక్షం,హైదరాబాద్

తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని అభివర్ణించారు.అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ప్రజా చైతన్యాన్ని రగిలించిందని తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి

2

సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ తెలంగాణ గడ్డ స్వభావమని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతలు



నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలి

- భైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు..
- పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు
- బడా గణేశ్ ను దర్శించుకున్న హరీశ్, తలసాని, కాలేరు వెంకటేశ్

2

- ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్న హరీశ్ రావు
- నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

మన ప్రజాపక్షం,హైదరాబాద్

భాగ్యనగరం నడిబొడ్డున కొలువైన ప్రపంచ ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచముఖ సంకట మహాగణపతిని బీజేపీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దర్శించుకున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... చార్మినార్, గోల్కొండ కోటల మాదిరిగానే హైదరాబాద్ అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా సగర్వంగా చాటడంలో

మతం రంగు పులిమే ప్రయత్నం

సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది: కవిత

- సెప్టెంబర్ 17 సందర్భంగా జెండా ఆవిష్కరించిన కవిత
- తెలంగాణ పోరాట స్ఫూర్తిని గుర్తుచేసిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి
- కాంగ్రెస్, బీజేపీలపై కవిత విమర్శలు
- విలీన చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆరోపణ
- మతాలకు అతీతంగా ప్రజలు పోరాడారని వెల్లడి



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల

చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్



2

- తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి
- రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు
- ఎంఐఎంకు అనుకూలంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శ

మన ప్రజాపక్షం,హైదరాబాద్

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి

మావోయిస్టులకు భారీ దెబ్బ..

2

రూ.2.20 కోట్ల రివార్డు ఉన్న అగ్రనేత లొంగుబాటు

- మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అసిమ్ మండల్ లొంగుబాటు
- జార్ఖండ్, ఒడిశాలలో కలిపి ఇతనిపై రూ.2.20 కోట్ల రివార్డు
- పలు హింసాత్మక ఘటనల్లో కీలక పాత్ర పోషించిన అసిమ్
- మండల్ నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు అధికారుల ప్రయత్నం

మన ప్రజాపక్షం,బెంగాల్



మావోయిస్టు పార్టీకి పెను దెబ్బ తగిలింది. సీపీఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యుడైన అసిమ్ మండల్ అలియాస్ ఆకాశ్ పశ్చిమ బెంగాల్‌లో లొంగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇతనిపై జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలు భారీ మొత్తంలో రివార్డులు ప్రకటించాయి. జార్ఖండ్ ప్రభుత్వం ఇతని తలపై

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు షురూ



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు మొదలైంది. 2027 మార్చిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఎమ్మెల్సీ

కేటీఆర్ పీఆర్ఓ మహేష్‌పై కేసు నమోదు



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఆర్ఓ మహేష్‌పై బొల్లారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 8న

2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు..

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని కేసీఆర్ పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు.కేసీఆర్ స్వయంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లను గతంలో ఎక్స్‌లో పంచుకున్న పొంగులేటి.. తెలంగాణ ఉద్యమ కాలంలో, ఆ తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన ఆస్తులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్లే స్పష్టం చేస్తున్నాయని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని పొంగులేటి ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లే ఈ ఆస్తులు వచ్చాయా అని నిలదీశారు. అయితే ఇవన్నీ ఆరోపణలేనని, వాటిపై సంబంధిత ఆధారాలు లేదా అధికారిక నిర్ధారణను పొంగులేటి తన పోస్టులో వెల్లడించలేదు.ఉద్యమకారుల త్యాగాల పునాదులపై కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకుందని పొంగులేటి ఆరోపించారు. కేసీఆర్‌కు పుట్టుకతోనే వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ చెబుతున్నారని, మరి 2004 ఎన్నికల అఫిడవిట్‌లో ఆ వివరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు.ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాశారా? లేక ప్రజలకు తప్పుడు సమాచారం చెబుతున్నారా? అని కేటీఆర్‌ను పొంగులేటి నిలదీశారు.

నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరిమాణంలోనే కాక, భక్తుల నమ్మకంలోనూ ఇది 'బడియా గణేశ్'గా నిలిచిందని అభివర్ణించారు. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తులో పూర్తిగా మట్టితో రూపుదిద్దుకున్న పంచముఖ సంకట మహాగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు గొప్ప సందేశమిచ్చిందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి ముప్పు లేని మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.మరోవైపు ఉత్సవాలను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నామో, నిమజ్జన ఘట్టంలోనూ అంతే అప్రమత్తత అవసరమని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పటాన్‌చెరు పరిధిలో నిమజ్జనం సమయంలో చోటుచేసుకున్న విషాదకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగం, ఉత్సవ సమితులు సమన్వయంతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు షురూ

మొదటి పేజీ తరువాయి

స్థానంతోపాటు, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 28 నుంచి ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలుకానుంది.నవంబర్ 6 వరకు ఈ దరఖాస్తులను స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. అనంతరం డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన పాత ఓటర్లు కూడా ఈసారి కొత్తగా ఫారం-18 దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. అర్హత కలిగిన పట్టభద్రులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.



కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..

మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు.కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

విచారణకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు.కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

మొదటి పేజీ తరువాయి

రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు.తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

కేటీఆర్ పీఆర్ఓ మహేష్‌పై కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద అప్పటికే ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అక్కడికి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ క్రమంలో బొల్లారం చెక్‌పోస్ట్ వద్ద బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణమూర్తితో కేటీఆర్ పీఆర్ఓ మహేష్ వాగ్వాదానికి దిగినట్లు పోలీసులు పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు విధించిన ఆంక్షలను పట్టించుకోకుండా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారని, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఏసీపీని దూషించడం, కేకలు వేయడంతో పాటు విధులకు ఆటంకం కలిగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి మహేష్‌పై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 132, 223 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



మతం రంగు పులిమే ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి

కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు.బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు.జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు పైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు.కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్ వంటి కవులు, రచయితలు తమ రచనలతో ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని చెప్పారు. వారి స్ఫూర్తితో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వారు పోరాటంలో ముందుకు వచ్చారని పేర్కొన్నారు.అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన కూడా కులమతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని కవిత అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

మావోయిస్టులకు భారీ దెబ్బ..

మొదటి పేజీ తరువాయి

రూ.1 కోటి రివార్డు ప్రకటించగా, ఒడిశా ప్రభుత్వం రూ.1.20 కోట్లు రివార్డు ప్రకటించింది. మొత్తం మీద ఇతనిపై రూ.2.20 కోట్ల రివార్డు ఉంది.పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా, చంద్రకోన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉత్తర ఫుల్‌చుక్ గ్రామ నివాసి అయిన అసిమ్ మండల్.. మావోయిస్టు పార్టీలో ఆకాశ్, తిమిర్, మనోజ్, దీపక్, రాకేశ్ వంటి పలు పేర్లతో కార్యకలాపాలు సాగించాడు. ముఖ్యంగా జార్ఖండ్‌లోని కోల్హాన్, సారండా ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ఇతని లొంగుబాటును జార్ఖండ్ పోలీసులు కూడా ధృవీకరించారు.జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఇతనిపై సుమారు 55 తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీటిలో చాలా వరకు భద్రతా బలగాలపై దాడులు, ఎన్‌కౌంటర్లకు సంబంధించినవే. 2026 మార్చి 1న చైబాసాలోని మరంగ్‌పొంగ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో కోబ్రా 209వ బెటాలియన్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్‌తో సహా ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడటంలో ఇతని పాత్ర ఉంది. అలాగే, 2025 ఏప్రిల్ 12న రాధాపోర వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక జార్ఖండ్ జాగ్వార్ జవాన్ మరణించాడు.ఇవేకాక, 2023 జనవరి 11న టోంటో పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంబహాక అటవీ ప్రాంతంలో జరిగిన ఐఈడీ పేలుడులో 9 మంది కోబ్రా బెటాలియన్ సిబ్బంది గాయపడ్డారు. 2020 మే 31న జోన్వాలో, 2018 జులై 11న ఝాటీ పహారీలో జరిగిన దాడుల్లో చెరొక భద్రతా సిబ్బంది మరణించారు. ఈ ఘటనలన్నింటిలోనూ అసిమ్ మండల్ కీలక సూత్రధారిగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.ప్రస్తుతం అసిమ్ మండల్‌ను అదుపులోకి తీసుకున్న భద్రతా ఏజెన్సీలు.. మావోయిస్టుల నెట్‌వర్క్, ఆయుధ నిల్వలు, రహస్య స్థావరాలపై కీలక సమాచారం రాబట్టేందుకు విచారిస్తున్నాయి. ముఖ్యంగా సారండా అడవుల్లో దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాల గురించి ఇతని ద్వారా కీలక సమాచారం లభించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

మొదటి పేజీ తరువాయి

చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయని గుర్తు చేశారు.భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడిందని, నిజాం ఆంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు రగిలాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాటం చేశారని అన్నారు. రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, చాకలి ఐలమ్మ వంటి యోధులు పోరాటాలకు నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారని వివరించారు.

రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన

ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయినట్లు సీఎం తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం సెప్టెంబరు 17వ తేదీ అని గుర్తుచేశారు.సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడుతోందని చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలుగా ఉందని, దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం ఇది అధికమని అన్నారు.

2.25 లక్షల మందికి కొత్త పింఛన్లు

కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని, పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని సీఎం చెప్పారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రకటించారు. ప్రతి కుటుంబం ఆత్మ గౌరవంతో జీవించాలనేది తమ ప్రభుత్వ ఆశయమన్నారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు గుర్తు చేశారు.



న్యూ మూన్ స్కూల్లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



ఉప్పునుంతల, మన ప్రజాపక్షం :నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని వెల్టూర్ గ్రామంలో న్యూ మూన్ స్కూల్ లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు నజిమఅజిమొద్దీన్ జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం తెలంగాణ చరిత్ర, నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటం,తెలంగాణ ప్రాంత ప్రజల త్యాగాలు మరియు విమోచన దినోత్సవ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ చరిత్రపై అవగాహనతో పాటు దేశభక్తి భావన, సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పరి బాలరాజు ఉపాధ్యాయులు, కృష్ణ, మార్టిన్, సువర్ణ విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



నెల్లుట్ల చెరువు వద్ద నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

జనగామ, మన ప్రజాపక్షం:
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగేలా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన నిమజ్జన కేంద్రమైన నెల్లుట్ల చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి ఆమె పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన చైర్‌పర్సన్



జనగామ, మన ప్రజాపక్షం:
పెంబర్తి వై జంక్షన్ వద్ద హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి, జనగామ మున్సిపల్ అభివృద్ధి అంశాలపై చర్చించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన

జిల్లాను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం
:ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన, సంక్షేమంతో కూడిన ప్రజా పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగానే నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాగర్‌కర్నూలు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పతాకావిష్కరణకు ముందు తెలంగాణ తల్లి, జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఅతిథి సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ప్రజల సుదీర్ఘ పోరాటం, ఉద్యమకారుల త్యాగాలు ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించడం ద్వారా అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహనీయులు, ఉద్యమకారులు, అమరవీరులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందని సిరిసిల్ల రాజయ్య అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సిరిసిల్ల రాజయ్య సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు ప్రయోజనం అందించడం వంటి అంశాల్లో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని,ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరినప్పుడే ప్రజా పాలనకు సార్థకత చేకూరుతుందని,నాగర్‌కర్నూల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు.జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,జిల్లా ఎస్పీ లు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రజా సంక్షేమం, జిల్లాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న అధికార యంత్రాంగానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని, అదే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలకపల్లి కేకే రెడ్డి ఉన్నత పాఠశాల, తూడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించగా, వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ఆహుతులు అభినందించారు.ప్రత్యేకంగా విద్యార్థులతో ముఖ్యఅతిథి కలెక్టర్ విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, డిఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడు

చేతివృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది

రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని, చేతివృత్తులు, కళలు, నైపుణ్యాలకు విశ్వకర్మ ఆదర్శప్రాయుడని, సమాజ నిర్మాణంలో చేతివృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని హిందూ పురాణాలు, వేద సంప్రదాయాల్లో భగవాన్ విశ్వకర్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఋగ్వేదం, కృష్ణ యజుర్వేదంలో విశ్వకర్మను సృష్టికర్తగా పరిగణించినట్లు తెలిపారు. సృష్టి నిర్మాణానికి ప్రతీకగా, శిల్పకళ, వాస్తుకళ, వివిధ చేతివృత్తులకు ఆద్యుడిగా విశ్వకర్మను ప్రజలు కొలుస్తారని,తరతరాలుగా తమ నైపుణ్యాలను, వృత్తి సంప్రదాయాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతివృత్తిదారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి నైపుణ్యాలను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేసి ఆర్థికంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అండగా నిలవడంతో పాటు, వారికి అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. యువత సంప్రదాయ వృత్తుల్లోని నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జోడించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తిదారుల సంక్షేమం, వృత్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయం, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, బీసీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

అభివృద్ధి, సంక్షేమంలో జనగామ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది

జనగామ, మన ప్రజాపక్షం:
ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణిలతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ముందుగా వనంత (ఎస్ఏ తెలుగు, జెడ్పీహెచ్ఎస్ పెంబర్తి) ఆధ్వర్యంలో విద్యార్థుల బృందంచే జాతీయ గేయాలాపన చేశారు. ఆ వెంటనే ముఖ్య అతిథి జాతీయ జెండాను ఎగురవేశారు. వెనువెంటనే జాతీయ గీతం ఆలపించారు. తదనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని ముఖ్య అతిథి స్వీకరించారు. తదుపరి తెలంగాణ రాష్ట్ర గీతావళి ఆలపించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజని అన్నారు. 78 వసంతాలు పూర్తి చేసుకున్నామని, 79వ వసంతంలోకి అడుగు పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగుతోందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు.జనగామ జిల్లా విద్య, వ్యవసాయం, సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలుస్తోందని కొనియాడారు. నిరంతరం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ, విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామని వెల్లడించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల వేడుకల్లో భాగంగా గణపతి ఉ నమో నరసింహ – మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే సూదు సూదు సుక్కలు చూదు – ఎంజేపీటీబీడబ్ల్యూఆర్ఎస్ (బాలికలు), బచ్చన్నపేట, అడ్డేదు అడ్డేదు మల్లెలు నా తెలంగాణ -- సెయింట్ పాల్స్ స్కూల్, జనగామ విద్యార్థుల నృత్యాలు వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



విధిగా సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

రిజర్వేషన్లు, రోస్టర్ విధానం పక్కాగా అమలు చేయాలి

ప్రజల దరఖాస్తులను గౌరవంగా స్వీకరించి సత్వరమే పరిష్కరించాలి

ఎస్సీ,ఎస్టీల సమస్యలు జిల్లా స్థాయిలోనే పరిష్కారం కావాలి


రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సామాజిక, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎస్సీ ఎస్టీల విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలు తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మాట్లాడి, సమస్యను పూర్తిగా తెలుసుకుని తగిన మార్గనిర్దేశం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు.గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాకు విచ్చేసిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం సమర్పించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు, న్యాయపరమైన అంశాలపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, లతో కలిసి బక్కి వెంకటయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా, ఉపాధి పథకాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని బక్కి వెంకటయ్య తెలిపారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, పబ్లిక్ స్కూళ్లలో సీట్లు, ఉన్నత విద్య, విదేశీ విద్యకు అందించే ఆర్థిక సహాయం, భూమి ఆధారిత పథకాలు తదితర వివరాలను అర్హులైన వారికి తెలియజేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు సహకరించాలని సూచించారు.ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే సివిల్ రైట్స్ డే సమావేశాలకు పోలీస్, రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సమావేశాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, తహసీల్దార్లు స్వయంగా హాజరై సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధ్యత కలిగిన అధికారుల స్థానంలో ఇతర సిబ్బందిని పంపకుండా అధికారులు స్వయంగా సమావేశాలకు హాజరయ్యేలా జిల్లా స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి నెల చివరి వారంలో సంబంధిత స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంపై పురోగతిని సమీక్షించాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రిజర్వేషన్ నిబంధనలు, రోస్టర్ విధానం, రిజర్వేషన్ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. రిజర్వేషన్ల అమలులో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు కేటాయించిన నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని చైర్మన్ స్పష్టం చేశారు. నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కేటాయించిన బడ్జెట్‌కు అనుగుణంగా నిధులను సక్రమంగా వినియోగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులకు సూచించారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు.ఎస్సీ, ఎస్టీలపై నమోదైన కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు చట్ట ప్రకారం వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని బక్కి వెంకటయ్య సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేసే మంచి అవకాశమని, అధికారులు మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును సానుకూలంగా పరిశీలించి, సమస్యలను సాధ్యమైనంత వరకు జిల్లా స్థాయిలోనే పరిష్కరించాలని తెలిపారు. తద్వారా ప్రజలు రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పరిహారం, కులాంతర వివాహాల పరిహారం, పెండింగ్ నిధుల వివరాలను సమర్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాల వివరాలను అందించాలని కమిషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండు మోడల్ స్కూళ్లు, 20 కేజీబీవీలు ఉన్నట్లు వివరించారు. గురుకులాలు, జ్యోతిరావు పూలే పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై చైర్మన్ ఆరా తీశారు.మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలని స్పష్టం చేశారు. వారికి పీఎఫ్, బీమా సౌకర్యాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఉపాధి హామీ పనులు, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాల నిర్మాణం తదితర అంశాలపై కూడా సమీక్షించారు. అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు సూచించిన సలహాలు సూచనల మేరకు ఎస్సీ,ఎస్టీ ప్రజలకు మెరుగైన వసతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, జిల్లాకు అవసరమైన నిధుల వినియోగం, బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ తదితరాంశాలపై ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా కృషి చేయునున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు చైర్మన్ పలు అంశాలపై నివేదికను అందజేశారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్ ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ సమావేశంలో ఎస్సీ కమిషన్ సభ్యులు కే.లక్ష్మీనారాయణ, నేనావత్ రాంబాబు నాయక్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయం, జిల్లా ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోట జి,ఆర్డీవోలు, డీఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు





అచ్చంపేట, మన ప్రజాపక్షం:తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.మొదటగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్వర్గీయ వనం ఝాన్సీ రాణి విగ్రహం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం కేక్ కట్ చేసి మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు.అలాగే విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి,అక్కడ అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్ర, పోరాట స్ఫూర్తిని గుర్తుచేసే రోజని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.అచ్చంపేట బీజేపీ పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కె వి ఎల్ ఎన్ రాజు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మంగ్యా నాయక్,మండికారి బాలాజీ, రేనయ్య, ధర్మానాయక్, ఆంజనేయులు, బల్మూరు జానకి, నిషాదు యాదమ్మ, తేజస్విని, మహేశ్వరి, తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు కాకుండా భవిష్యత్ తరాలకు అందిద్దాం

నల్గొండ,మన ప్రజాపక్షం:చరిత్రలో ఒక కీలకమైన చారిత్రక ఘట్టం.రోజును విలీన దినోత్సవం, విమోచన దినోత్సవం, జాతీయ సమైక్యత దినోత్సవం, ప్రజా పాలన దినోత్సవం వంటి విభిన్న పేర్లతో వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలు తమ తమ దృక్పథాల మేరకు గుర్తిస్తున్నాయి.భిన్న అభిప్రాయాలు ప్రజాస్వామ్యంలో సహజమే. అయితే చారిత్రక ఘటనలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు, రాజకీయ ప్రయోజనాలకు లేదా పరస్పర ఆరోపణలకు పరిమితం చేయడం మాత్రం సమాజానికి మేలు చేయదు.1948 నాటి పరిణామాలను రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసుకుని చెప్పడం కాకుండా, ఆ కాలం నాటి సమగ్ర చరిత్రను ప్రజల ముందుంచాలి. నిజాం పాలన, రజాకార్ల పాత్ర, తెలంగాణ రైతాంగ పోరాటం, ప్రజల త్యాగాలు, భారత యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం ఏకీకరణకు దారితీసిన పరిణామాలు–చరిత్రలోని ప్రతి కోణాన్ని ఆధారాలతో ప్రజలకు, ముఖ్యంగా నేటి యువతకు అందించాలి. ఈ నేపథ్యంలో తెలంగాణ జేఏసీ తరఫున ప్రజలకు, మేధావులకు, చరిత్రకారులకు, విద్యావేత్తలకు, యువతకు మా విజ్ఞప్తి.చరిత్రపై చర్చ జరగాలి.కానీ చరిత్ర వక్రీకరణకు తావుండకూడదు.భిన్న అభిప్రాయాలు ఉండాలి.కానీ పరస్పర ద్వేషానికి తావుండకూడదు.రాజకీయ కార్యక్రమాలు జరగవచ్చు.కానీ చరిత్రను ఓటు బ్యాంకు రాజకీయాలకు పరిమితం చేయకూడదు.ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో రాజకీయాలకు అతీతంగా చారిత్రక చర్చలు, సదస్సులు నిర్వహించాలి. పాత పత్రాలు, అరుదైన ఫొటోలు, ప్రత్యక్ష సాక్షుల జ్ఞాపకాలు, చారిత్రక ఆధారాలను సేకరించి భద్రపరచాలి.విద్యార్థులు, యువత చరిత్రపై అధ్యయనం చేసి వాస్తవాలను తెలుసుకునేలా ప్రోత్సహించాలి.సోషల్ మీడియాలో ఆధారాలు లేని ప్రచారాన్ని నమ్మకుండా, చారిత్రక ఆధారాలతో నిజానిజాలను పరిశీలించే బాధ్యతాయుతమైన పౌర సంస్కృతిని పెంపొందించాలి.సెప్టెంబర్ 17 ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినది కాదు. ఏ ఒక్క వర్గానికి చెందినది కాదు. అది తెలంగాణ ప్రజల చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయం.అందుకే ఈ చారిత్రక రోజును రాజకీయ విభేదాలకు వేదికగా కాకుండా, చరిత్రను తెలుసుకునే, త్యాగాలను స్మరించుకునే, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే సందర్భంగా మలచాలి.ఓట్ల కోసం చరిత్రను ఉపయోగించకండి.చరిత్ర నుంచి భవిష్యత్ తరాలు నేర్చుకునేలా చేయండి.రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను మలచకండి.వాస్తవ చరిత్రను రేపటి తరాలకు అందించండి.చరిత్రను మనకు అనుకూలంగా మార్చుకోవడం కాదు.చరిత్ర నుంచి మనల్ని మనం తెలుసుకోవడం ముఖ్యం.వాస్తవాలను తెలుసుకుందాం.భిన్న దృక్పథాలను గౌరవిద్దాం.చారిత్రక ఆధారాలను పరిరక్షిద్దాం.రేపటి తరాలకు వాస్తవ చరిత్రను అందిద్దాం.



హిందీ భాషా వైభవాన్ని చాటుదాం..వేడుకలకు భారీగా భాషా పండితులు తరలిరండి

రేపు జిల్లా స్థాయి జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 19న నిర్వహించనున్న జిల్లా స్థాయి జాతీయ హిందీ దినోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా పండిత పరిషత్ అధ్యక్షులు బి. ఈ. విజయకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.హిందీ భాష ప్రాముఖ్యతను చాటిచెప్పడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో హిందీ భాషపై ఆసక్తి, గౌరవాన్ని పెంపొందించేందుకు వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ఉపాధ్యాయులకు ఓడీ సౌకర్యం కల్పించనున్నట్లు, అన్ని మేనేజ్‌మెంట్లకు చెందిన కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఈ సౌకర్యం ఉంటుందని తెలిపారు.వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు హిందీ భాషకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ తదితర అధికారులు, ప్రముఖులు పాల్గొననున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా విజయవంతం చేయాలని జిల్లా పండిత పరిషత్ నాయకులు కోరారు.



గుడిసెలు లేని పట్టణంగా చూడడమే లక్ష్యం

మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

కల్వకుర్తి, మన ప్రజాపక్షం :
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో రియనాకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా ఇందిరమ్మ ఇల్లును కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి పట్టణాన్ని గుడిసెలు లేని పట్టణంగా చూడడమే తమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ షేక్ ఏజాస్, చిత్తరి ఎల్లమ్మ శ్రీనివాసులు, హుమ్లీ హన్మ నాయక్, మాజీ కౌన్సిలర్ చిన్న, యువ నాయకులు దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ



అచ్చంపేట, మన ప్రజాపక్షం :
అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం మరియు అంబేద్కర్ ప్రజా భవన్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ జాతీయ జెండాను ఆవిష్కరించి,ప్రజా పాలన,ప్రజాస్వామ్య విలువలు,తెలంగాణ అభివృద్ధి కోసం అందరం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.అనంతరం ప్రజా ప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు సిబ్బందితో కలిసి ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



పీఎం మోదీ జన్మదినం సందర్భంగా మహిళ కార్మికులకు పాలతో పాదాభిషేకం....చీరల పంపిణీ

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం

:ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ మహిళ కార్మికులకు బిజెపి నాయకులు వారధి శీను,బిజెపి టౌన్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికురాలి పాదాలు పాలతో కడిగి ప్రతి ఒక్కరికి చీరలు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సుధాకర్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు పద్మ,రాష్ట్ర ఓబిసి మాజీ కార్యవర్గ సభ్యులు మలికిడి లక్ష్మణ్, టౌన్ జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు ప్రగతి,సీనియర్ నాయకులు సైదులు,సరిత,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాతో ఉద్యోగావకాశాలు

17 గ్రామాలలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



చిలుకూరు, మన ప్రజాపక్షం:
కోదాడ నియోజకవర్గంలో సెప్టెంబర్ 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువతీ,యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు, కార్యదర్శి హనుమంతరావు పిలుపునిచ్చారు. జాబ్ మేళాపై యువతకు అవగాహన కల్పించేందుకు మండలంలోని 17 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.మండల అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పిండాత్రి హనుమంతరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో వందలాది కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు పోస్టర్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమకు ఆసక్తి ఉన్న కంపెనీలను ఎంపిక చేసుకోవడంతో పాటు ముందుగానే బయోడేటాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఒకే వేదికపై వివిధ సంస్థల్లో అవకాశాలను అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మార్గదర్శకత్వంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందాలని కోరారు.కార్యక్రమంలో ఎడవెల్లి పుల్లారావు, చిలుకూరు మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



డీసీసీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జనగామ, మన ప్రజాపక్షం:
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరయ్యారు. డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జెండాకు వందనం చేశారు.ఈ కార్యక్రమంలో వైటిడిఏ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కమిటీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగ్గురు కుమారుల మృతితో మనస్తాపం.. వృద్ధ దంపతుల ఆత్మహత్య



జనగామ, మన ప్రజాపక్షం:
ముగ్గురు కుమారులు వివిధ కారణాలతో మృతి చెందడంతో తీవ్ర మనస్తాపానికి గురైన వృద్ధ దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన గబ్బెట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామకు చెందిన కర్రం లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె తల్లిదండ్రులు గైని లక్ష్మి (86), గైని పుల్లయ్య (91) దంపతులు గబ్బెట గ్రామానికి చెందినవారు. వీరికి ఐదుగురు సంతానం కాగా, ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. అయితే, కాలక్రమంలో ముగ్గురు కుమారులు వివిధ కారణాలతో మృతి చెందారు. దీంతో తమ పిల్లలను కోల్పోయిన బాధను తట్టుకోలేక వృద్ధ దంపతులు తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.కుమారుల మరణం తర్వాత వృద్ధ దంపతులు తరచూ దిగులుగా ఉంటూ, తమ జీవితంలో ఆనందం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులతో చెప్పేవారని సమాచారం. వృద్ధాప్యంలో ఇతరులకు భారం కావద్దనే భావన కూడా వారిలో పెరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది, ఇద్దరూ కలిసి పురుగుల మందు తాగినట్లు పోలీసులు తెలిపారు.పురుగుల మందు తాగిన విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వారిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే పరిస్థితి విషమించడంతో ఇద్దరూ మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలోనూ విషాద వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు రఘునాథపల్లి ఎస్ఐ డి. నరేష్ తెలిపారు.

దేవాదుల నీటితో జనగామకు శాశ్వత పరిష్కారం



జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణంలో రాబోయే రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవాదుల ప్రాజెక్ట్ నుండి ప్రత్యేక కాలువల ద్వారా జనగామ డ్యామ్‌కు సాగు, తాగునీటిని విడుదల చేయించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రాజెక్ట్ కాలువలు మరియు డ్యామ్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా వైస్ చైర్మన్ భూష పర్వతాలు మాట్లాడుతూ, దేవాదుల జలాలు జనగామ డ్యామ్‌కు చేరుకోవడంతో పట్టణ ప్రజల తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమయానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గోపగాని సుగుణాకర్, సేవెల్లి మధు, ఉడుగుల కిష్టయ్య, సువార్త, మంజుల, వెన్నెల, కుమార్, మామిడాల రాజు–రజిత, ఎనగందుల కృష్ణ–అనూష తదితరులు పాల్గొని ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

గొర్రెల పెంపకదారుల సంఘం భూమి అక్రమ రిజిస్ట్రేషన్

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లా పెద్దపహాడ్ గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున గొర్రెల పెంపకదారుల సంఘానికి చెందిన 4 ఎకరాల 04 గుంటల భూమిని ఉస్మానియా అగ్రో ఇండస్ట్రీస్ వారు అక్రమంగా, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సంఘ సభ్యులు ఆరోపించారు.సంఘంలో దాదాపు 60 మంది సభ్యులు ఉన్నారని, ఈ భూమిని గొర్రెల పెంపకదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గొర్రెల పంపిణీ / వరహాల పథకం కింద కేటాయించిందని తెలిపారు. ఇట్టి భూమికి సర్వే నెం. 582/ఎఫ్ లో గల భూమిని తేదీ 08/06/2005 రోజున డాక్యుమెంట్ నెం.5556/2005 ద్వారా శ్రీ మల్లికార్జున గొర్రెల పెంపకదారుల సంఘం పేరున రిజిస్ట్రేషన్ చేయించామని పేర్కొన్నారు. అయితే తమ సంఘ సభ్యులకు ఎవరికీ తెలియకుండా, తమ ప్రమేయం లేకుండానే తేదీ 02/01/2007 రోజున డాక్యుమెంట్ నెం. 11/2007 ద్వారా ఉస్మానియా అగ్రో ఇండస్ట్రీస్ వారు తిరిగి రిజిస్ట్రేషన్ చేసుకొని దౌర్జన్యంగా భూమిని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి విషయమై పలుమార్లు వెళ్లి అడగగా తమను బెదిరించారని, ఆ రోజు నుండి నేటి వరకు తమ భూమి కోసం పోరాడుతున్నామని తెలిపారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఫోర్జరీ సంతకాలతో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ జరిపి, చర్యలు తీసుకొని తమ సంఘ భూమిని తిరిగి తమకు అప్పగించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





గిరిజనుల అభ్యున్నతికి బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టింది

చిలుకూరు,మన ప్రజాపక్షం:
గిరిజనుల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. బుధవారం దూతండ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గిరిజన లంబాడీల ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్టీ రిజర్వేషన్లు ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రక నిర్ణయం అని వారు అన్నారు. ఈ నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గిరిజనుల హక్కులకు మరింత బలమైన పునాది ఏర్పడిందని అన్నారు. తండాలకు గ్రామపంచాయతీ హోదా కల్పిస్తూ ఒక వెయ్యి 326 తండాలో 525 గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజన ప్రాంతాలలో స్వయం పాలనకు బాటలు వేశారని, గిరిజన అభివృద్ధి విద్యా సంక్షేమం మౌలిక వసతులు వ్యవసాయం తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బట్టు,శివాజీ నాయక్, తాళ్లూరి, శ్రీను, అలస కాని, జనార్ధన్, సర్పంచ్ లావూరి రమాదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొర్ర సురేష్, బానోత్ వాసు, నునావత్ శకుంతల, నాగేందర్, ఎస్.కె పాషా, షాకీర్, తేజావత్ దూదియా, శంకర్, దేశాయ్, బాలాజీ, బానోత్ బాలాజీ, కొక్య, లింగయ్య, పండ్ల గోపి, వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గిరిజన సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



చిలుకూరు, మన ప్రజాపక్షం:
చిలుకూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను, చారిత్రక నేపథ్యానికి గుర్తు చేస్తూ నిజాం నిరంకుశ పాలన రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్, ఆర్ఐలు సీతయ్య, శ్వేత, ఏపీఓ నిర్మల, టిఏ మాధవి, సుజాత, గిరి, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

జనగామ, మన ప్రజాపక్షం:
శిల్పకళ, నిర్మాణ రంగం, చేతివృత్తులు, సాంకేతిక నైపుణ్యాలకు విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.గురువారం నాడు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు నిర్మాణం, శిల్పకళకు ప్రతీక అని, తన అపారమైన సృజనాత్మకత, అసమాన ప్రతిభతో సమాజ ప్రగతికి విశేషంగా దోహదపడిన ఆయన ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, భగవాన్ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, జిల్లా విశ్వబ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షులు రామేశ్వర చారి, ఉపాధ్యక్షులు ఉప్పలయ్య చారి, విశ్వబ్రాహ్మణ కుల మహిళా సంఘం ఉపాధ్యక్షులు గంగాభవాని, జనగామ పట్టణ వడ్రంగి సంఘం అధ్యక్షులు సాంబయ్య చారి, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు దిగోజు నరసింహ చారి, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు నోముల బాలరాజు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, చేతివృత్తిదారులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ భవన్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



హనుమకొండ,మన ప్రజాపక్షం:
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల నిరంకుశ పాలన నుంచి విముక్తికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సెప్టెంబర్ 17వ తేదీ నిదర్శనమని పేర్కొన్నారు. సాయుధ పోరాట యోధుల వీరోచిత త్యాగాలు, అమరవీరుల బలిదానాల పునాదులపైనే నేడు తెలంగాణలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని అన్నారు.గత పాలకుల హయాంలో ప్రజల గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు జరిగాయని ఆమె విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు చేరువగా 'ప్రజాపాలన' అందిస్తోందని తెలిపారు.నాడు సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు ద్వారా ప్రజల వద్దకు తీసుకెళ్తోందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వానికి తలుపులు తెరిచి పనిచేస్తున్నామని పేర్కొన్నారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలిగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, జిల్లా చైర్మన్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్‌జీపీఆర్ఎస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

జనగామ, మన ప్రజాపక్షం:
భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గురువారం ఓం సాయి ఫంక్షన్ హాల్లో మెగా రక్తదాన శిబిరం బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ సూచన మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి వచ్చి స్వచ్ఛందంగా నరేంద్ర మోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని 70 మంది రక్తం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య అధ్యక్షతన జెండా ఎగరవేసి విమోచన దినాన్ని జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరుట్ల దశమంత రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, కొంతం శ్రీనివాస్, బ్లడ్ క్యాంపు నిర్వహకులు మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్ ఉల్లోజు వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి పెద్దోజు జగదీష్, డాక్టర్ సెల్ జిల్లా కన్వీనర్ పెద్ది శశిధర్, పిట్టల సత్యం, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు హరీష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జీవనజ్యోతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, బంధారపు యాదగిరి, పవన్ శర్మ, బొమ్మ కంటి అనిల్, ఆవుల శ్రీనివాస్, దూసరి శివకృష్ణ, తుడుముల అనిల్ తదితరులు పాల్గొన్నారు

జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన పతాకావిష్కరణ



జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రజాపాలన పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ చైర్పర్సన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పట్టణ పారిశుధ్యం, పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు.ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం మరియు సేవాభావం కీలకమని పేర్కొన్నారు. జనగామ పట్టణ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మహిళలు, డ్రైవర్లు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారసులు కమ్యూనిస్టులే

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి,బిఆర్ఎస్



బల్మూర్,మన ప్రజాపక్షం:రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ నాయకులు చరిత్రను తెలుసుకోలేని బుద్ధిహీనులని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 'బాంచన్ దొర కాళ్ళు మొక్కుతా' అన్న చేతులు బందూక్‌లు పట్టి వెట్టికి, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. చిట్యాల ఐలమ్మ నాలుగు ఎకరాల భూ పోరాటం విసునూరు రామచంద్రారెడ్డి 50వేల ఎకరాల భూమిపై కొనసాగిందన్నారు. నిజాం పాలనలో కొనసాగిన బానిసత్వానికి వ్యతిరేకంగా ఈ పోరు నడిచిందని గుర్తు చేశారు. ఈ పోరాటంలో ఎందరో అమరులయ్యారని తెలిపారు.దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో భూస్వాముల చెరలో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని పేద రైతులకు పంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాదేనని అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి జీవం పోసిందని అన్నారు. ఈ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిందన్నారు. ఇలాంటి పోరాటాన్ని వక్రీకరిస్తూ బీజేపీ కాషాయదళం.. విమోచన దినంగా సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజలకు ఎక్కడ విమోచనం కలిగిందో బీజేపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ శ్రేణులకు చరిత్ర తెలియకపోతే తెలుసుకోవాలని సూచించారు. సాయుధ పోరాటం కుల, మతాల కోసం సాగిన పోరాటం కాదని.. నిరంకుశ, నియంత నిజాం సర్కారుపై చేసిన మహోత్తరమైన పోరాటమని స్పష్టంచేశారు. కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగానే నిజాం సర్కార్.. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యం నిజాం రజాకర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టులను జైల్లో పెట్టిందని గుర్తుచేశారు. నాటి నిజాం పాలనలో భూస్వాముల వద్ద వేల ఎకరాల భూమి పోగు పడినట్టు.. నేడు మోడీ పాలనలో వేలకోట్ల ప్రజాధనం మోడీ అనునాయుల వద్ద పోగుపడుతుందన్నారు.నిజాంల రజాకార్ల సంస్థ నాటి భూస్వాములకు ఎలా రక్షణగా ఉందో నేడు మోడీ ప్రభుత్వంలో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న దోపిడీదారులకు ఆర్ఎస్ఎస్ సంస్థ అలాగే అండగా ఉంటుందన్నారు.నిజాం వారసుడిగా మోడీ రజాకార్ల వారసులుగా ఆర్ఎస్ఎస్ పని చేస్తోందని తెలిపారు. ఆనాడు సాయుధ పోరాటంలో నిరంకుశ నిజాం సర్కార్ మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వారసులుగా ఎర్రజెండా బిడ్డలుగా భవిష్యత్‌లోనూ దేశంలో ఈ మోడీ లాంటి నియంత పాలకులను తరిమికొట్టేందుకు సీపీఐ(ఎం) ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇందుకు ప్రజలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.నిజాం రాజు హైదరాబాద్‌ను భారతదేశంలో కలపకుండా నిరంకుశంగా వ్యవహరించారని, వేల ఎకరాల భూములపై పెత్తనం సాగించాడని తెలిపారు. ఆరాచక పాలనకు వ్యతిరేకంగా నిజాం పాలన అంతానికి ఆనాడు కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యం చేసి కులమతాలకు అతీతంగా ప్రజా పోరాటం సాగించారని తెలిపారు. దొడ్డి కొమురయ్యను హతమార్చిన తర్వాత పోరాటం ఉధృత రూపం దాల్చిందని వివరించారు. నిజాంకు తొత్తులుగా ఉన్న భూస్వాములు, జమిందార్లు, జాగీర్‌దార్లకు, దేశ్ ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ ప్రాంతంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచింది తెలంగాణ సాయుధ పోరాటమేనని చెప్పారు. ఈ పోరాటం ద్వారా 3వేల గ్రామాలను విముక్తి కలిగిందని, అనేక మంది ఈ పోరాటంలో అమరులయ్యారని గుర్తు చేశారు.సమానత్వం సాధికారత కోసం మరో పోరాటం చేయాలని అన్నారు. నిజాం రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యునిస్టులదేనన్నారు. తెలంగాణ విమోచనం పేరిట చరిత్రను మతోన్మాద శక్తులు వక్రీకరిస్తున్నాయని తెలిపారు. సాయుధ పోరాటానికి ఆర్ఎస్ఎస్, బీజేపీకి ఏ మాత్రం సంబంధం లేదని తెలిపారు. సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన పోరాటాన్ని హిందూ,ముస్లిం మతాల మధ్య కొట్లాటగా మార్చేస్తూ ప్రజలను చీల్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాద భావజాలంతో ముందుకు వస్తున్న బీజేపీ తప్పుడు ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సాయుధ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. బైక్ జాత బలమూరు నుండి కొండనాగుల కొత్త గుడిసెలు రామనగర్ కాలనీదుగా అచ్చంపేటకు చేరుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్, మండల కార్యదర్శి శంకర్ నాయక్, జిల్లా నాయకులు మల్లేష్ ,చింతల నాగరాజు, నిర్మల, సైదులు, కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బి.రాములు,సిపిఎం గ్రామ కార్యదర్శి ఎండి బాబర్, మండల నాయకులు ఎంపీ లాల్ మమ్మద్, శ్రావణ్ కుమార్, ఆంజనేయులు, కృష్ణయ్య, బాలరాజు, విష్ణు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా బహుజన విద్యార్థి మూమెంట్ సంఘం ఆవిర్భావం



హైదరాబాద్, మన ప్రజాపక్షం:బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి,సబ్బండ వర్గాల విద్యార్థి సంక్షేమం కోసమే ఈ బహుజన విద్యార్థి మూమెంట్ సంఘం ఆవిర్భవించడం జరుగుతుంది.తెలంగాణలో గాని భారత దేశంలోగానీ ఎన్నో విద్యార్థి సంఘాలు ఉన్నాయి, ఏర్పడుతున్నాయి వారి వారి వెసులుబాటుకి సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తున్నాయి కూడ అలాగే రాష్ట్రంలోగానీ దేశంలోగాని ఒక నూతన ఒరవడికను సృష్టించి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజ్ రీయంబర్స్ మెంట్ బకాయిలు,స్కాలర్ షిప్స్,నాణ్యమైన వసతితో కూడిన వసతి గృహాలు మరియు వ్యవస్థలో ఎన్నో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ స్కూల్స్,ప్రైవేట్ కాలేజీలు,ప్రైవేట్ యూనివర్సిటీలలలో సామాన్యుడికి ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేసే విధంగా ఈ ఆర్గనైజేషన్ పనిచేస్తుంది. అలాగే అసమానతలు లేని సమాజం,అంటారని తనంనిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలన,శాస్త్రీయ దృక్పథంతో అందరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తూ నవ యుగ సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది.ఈ సంఘం 7 గురు ప్రతినిధులతో తెలంగాణ ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అధ్యక్షుడిగా బాన్సువాడ వేదాంత్ మౌర్య,ఉపాధ్యక్షులుగా దుబ్బాక శివకళ్యాణి,ప్రధాన కార్యదర్శిగా మద్దెల సందీప్,జాయింట్ సెక్రటరీగా మహమ్మద్ లతీఫ్,ట్రెజరరీగా నేనావత్ ప్రవీణ్ కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్,నవీన్ మరియు లీగల్ అడ్వైజర్ పానుగంటి ప్రవీణ్ గార్లతో ఈ సంఘాన్ని లీగల్ గా స్థాపించడం జరిగింది. ఈ సమావేశంలో బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య మాట్లాడుతూ రాగ ద్వేషాలు లేకుండా ప్రతి ఒక్కరూ వారి వారి సిద్ధాంతాలను గౌరవించాలని అదేవిధంగా పనిచేయాలని సూచిస్తూ ఈ సంఘం మహనీయుల ఆలోచన,మేధావుల జ్ఞానాన్ని శాస్త్రీయ దృక్పథం అమలుకై అవగాహన కల్పిస్తూ నిష్పాక్షికంగాప్రజలవైపు విద్యార్థులవైపు బాధితులవైపు నిజాం వైపు నిలబడి పోరాడాలని ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తుల్లో భావ స్వారూప్యత కలిగిన విద్యార్థి సంఘులతో,ప్రజలబాగుకోరే రాజ్యాకియ పార్టీలతో నికార్సైన ప్రజా నాయకులతో కలసి పనిచేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని సమ సమాజ స్థాపన కోసం కృషి చేయడమే మా ధ్యేయమని ప్రజలను అవగాహన కల్పిస్తూ పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్,అంజన్ కుమార్,నవీన్,శ్రీశైలం,లోకేష్,రమేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు స్కాలర్స్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

నిమజ్జనం లేని గణనాథుడు...కోరిన కోరికలు తీర్చే లంబోదరుడు

పాలజ్ కి పోటెత్తిన భక్తులు



నిర్మల్,మన ప్రజాపక్షం:
మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లోని పాలజ్ గ్రామంలో కొలువైన 'కర్ర గణనాథుడు' అత్యంత విశిష్టమైన మరియు పర్యావరణహితమైన సాంప్రదాయానికి ప్రతీక. వినాయక చవితి నవరాత్రుల వేళ దేశవ్యాప్తంగా మట్టి మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పిఓపి)విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటే, ఇక్కడ మాత్రం గత 78 ఏళ్లుగా ఒకే కర్ర విగ్రహానికి పూజలు చేయడం ఈ ఆలయ ప్రత్యేకత.
లికర్ర గణనాథుని ప్రధాన విశిష్టతలు,చరిత్ర, విగ్రహ తయారీలి
వ్యాధుల నుండి విముక్తి జరుగుతుందని నమ్మకం. 1948 లో తెలంగాణ,మహారాష్ట్ర సరిహద్దులోని పాలజ్ గ్రామంలో కలరా, ప్లేగు వంటి అంటువ్యాధులు, కరువు తీవ్రంగా వ్యాపించాయి. ఆ సమయంలో గ్రామ పెద్దలు అరిష్టాలు తొలగాలని కర్ర వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్ణయించారు.ఆశ్చర్యకరంగా విగ్రహ ప్రతిష్ఠాపన తర్వాత గ్రామంలో వ్యాధులు పూర్తిగా నయమయ్యాయని భక్తుల నమ్మకం. కోరిన కోరికలు తీర్చే దేవుడు నాటి నుండి ఈ గణేశుడు భక్తుల పాలిట కొంగుబంగారంగా,అంటువ్యాధుల నుండి రక్షించే దేవునిగా పూజలందుకుంటున్నాడు.నిర్మల్ కళాకారుల హస్తకళ ఈ అపురూప కర్ర విగ్రహాన్ని నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ కొయ్యబొమ్మల నకాషీ కళాకారుడు పోలకొండ గుండాజీ వర్మ 1948లో టేకు కర్రతో అత్యంత సుందరంగా మలిచారు. నాటి నుండి నేటి వరకు అదే విగ్రహానికి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.
వినూత్న నిమజ్జన పద్ధతి, విగ్రహ భద్రత
ఈ వినాయకుడికి నిమజ్జనం ఉండదు. నవరాత్రుల చివరి రోజున ఈ కర్ర విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయరు. వాగు నీటితో అభిషేకం చేస్తారు.నిమజ్జనానికి బదులుగా, విగ్రహాన్ని ఊరేగింపుగా సమీపంలోని వాగు వద్దకు తీసుకెళ్లి, అక్కడ వాగు నీటితో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు.అభిషేకం ముగిసిన తర్వాత విగ్రహాన్ని తిరిగి ఆలయానికి తీసుకువచ్చి, ప్రత్యేకంగా కేటాయించిన ఒక బీరువా (అలమరా)లో భద్రపరుస్తారు.
సంవత్సరానికి ఒకేసారి
ఈ కర్ర గణేశుడు ఏడాది పొడవునా బీరువాలోనే దాచబడి ఉంటాడు. కేవలం వినాయక చవితి, నవరాత్రుల 11 రోజులు మాత్రమే ఈ విగ్రహాన్ని బయటకు తీసి ప్రజల దర్శనార్థం ప్రతిష్ఠిస్తారు. ఇతర గ్రామాలకు స్ఫూర్తిపాలజ్ కర్ర గణపతి పర్యావరణ స్పృహను చాటుతూ చుట్టుపక్కల ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచాడు. దీని స్ఫూర్తితో నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్‌కు చెందిన పలు గ్రామాలు అబ్దుల్లాపూర్, మాటేగాం, భోసి కూడా ప్రస్తుతం కర్ర గణపతులను తయారు చేయించుకుని పూజిస్తున్నాయి.

ప్రజా సంక్షేమమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యం



సూర్యాపేట,మన ప్రజాపక్షం:ప్రజా సంక్షేమం, ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన ప్రజా పాలన సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సూర్యాపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన పోలీస్ చర్య అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందని తెలిపారు. ఈ చారిత్రక పరిణామం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రజా పాలన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.తాగునీరు,పారిశుద్ధ్యం,రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ సూర్యాపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని నివేదిత తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దగలమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పురపాలక సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్లు గుణగంటి హేమ, ధరావత్ విజయ, రాపర్తి భవాని, శ్రీనివాస్, గండూరి రమేష్, పోలగాని మాధవి, కృష్ణ, భూక్యా లక్ష్మి, వల్దాస్ (రెబల్) శ్రీను, మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, ఎం.డి. గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, యాదగిరి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 చరిత్రను ప్రజలు గుర్తుంచుకోవాలి

బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగాలను మరువొద్దు
తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ ప్రాంతానిది కీలక పాత్ర
గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతా
ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు నిరంతరం పోరాడాలి
అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అడ్డుకుంటున్నారు
మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

జనగామ, మన ప్రజాపక్షం:
నగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా గురువారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సెప్టెంబర్ 17 ప్రాముఖ్యత, తెలంగాణ సాయుధ పోరా టం, బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగాలు, సాగునీరు, విద్యుత్, గిరిజన సంక్షేమం, భూ వివాదం తదితర అంశాలపై ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17ను కొందరు విమోచన దినంగా, మరికొందరు విలీన దినంగా పేర్కొంటారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజుగా సెప్టెంబర్ 17ను పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో నిజాం సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు చర్యలు చేపట్టిన చరిత్రను వివరించారు. సెప్టెంబర్ 17 సందర్భంగా జనగామ ప్రాంత ప్రజలు, నాయకులు బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. 1948 ఆగస్టు 27న జరిగిన బైరాన్‌పల్లి ఘటనలో 130 మంది అమరులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ ప్రాంతం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మతో పాటు అనేక మంది పోరాట వీరులు భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడారని గుర్తుచేశారు. నిజాం పాలన, కాసిం రజ్వీ సేనల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఈ ప్రాంతంలోని అనేక గ్రామాలు అగ్నిగుండాలుగా మారాయని పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క ప్రాజెక్టు, 42 కిలోమీటర్ల టన్నెల్ ద్వారా గతంలో జనగామ, చీటకోడూరు తదితర ప్రాంతాలకు సాగునీరు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో సాగునీటి సరఫరా సక్రమంగా లేదని పేర్కొన్నారు. బొమ్మకూరు, పెద్దపహాడు ప్రాంతాల ద్వారా చెరువులు నిండితే దిగువ ప్రాంతాలకు నీరు చేరుతుందని వివరించారు.నీటి సరఫరాకు అవసరమైన విద్యుత్ అందకపోవడం వల్ల సాగునీటి పంపిణీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. జనగామ పట్టణంతో పాటు చీటకోడూరు, పరిసర గ్రామాలకు కూడా నీరు సక్రమంగా అందేలా స్థానిక నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు.నీరు, కరెంట్ సమస్యలు ఏర్పడినప్పుడు ప్రజలను వెంట తీసుకుని సబ్‌స్టేషన్లు, సంబంధిత అధికారులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి అమలు చేసినట్లు, 3,250 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చినట్లు పేర్కొన్నారు.ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అందిన నిధులను ప్రస్తావిస్తూ, గిరిజనులకు రావాల్సిన ఉద్యోగాలు, మౌలిక వసతుల కోసం ముందుండి పోరాడతానని తెలిపారు.తనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన భూ ఆరోపణలను పల్లా రాజేశ్వర్ రెడ్డి ఖండించారు. 2008లోనే భూదాన్ యజ్ఞ బోర్డు నుంచి ఎన్ఓసీ వచ్చిందని, కోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయని తెలిపారు.2012లో ఒప్పందం జరిగి, 2014 జూన్‌లో ఎకరం 10 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఈ విషయానికి సంబంధించి స్పీకర్‌కు లేఖ, ఈమెయిల్, వాట్సాప్ ద్వారా సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. తాను విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష ఉద్యమాలు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని ప్రజా సమస్యల కోసం పోరాడినట్లు తెలిపారు. 2014 తర్వాత అధికారంలో ఉన్న సమయంలో కూడా స్వలాభం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు.మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు, స్కూటీలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వంటి హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయని విమర్శించారు.అసెంబ్లీలో నిరసన సందర్భంగా నల్ల దుస్తులు, టీషర్టులు ధరించి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లోపలికి అనుమతించలేదని, మహిళా ఎమ్మెల్యేలకు



మాట్లాడే అవకాశం ఇవ్వలేదని పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.

ఆంక్షలు అమెరికాకు వర్తించవా మరి?
రష్యా నుంచి యురేనియం కొనుగోలు చేస్తున్న అగ్రరాజ్యం!

రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై భారీ సుంకాలు విధించేలా అమెరికా కొత్త చట్టానికి మార్గం సుగమం చేసింది. 'లిండ్సే ఓ.గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్-2026'కు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. దీంతో రష్యా ఇంధనం కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు టారిఫ్ విధించే అధికారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు దక్కనుంది. అయితే ఇది ఆటోమేటిక్‌గా అమలయ్యే టారిఫ్ కాదు. ట్రంప్ ఆ అధికారాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో రష్యా నుంచి వచ్చే అణు ఇంధనంపై మాత్రం అమెరికా పూర్తిగా తలుపులు మూయలేదు. ముఖ్యంగా రష్యా నుంచి లభించే తక్కువ సాంద్రత యురేనియం (లాజుఖ) విషయంలో పరిమిత మినహాయింపులు కొనసాగుతున్నాయి. అమెరికా అణు విద్యుత్ రంగానికి రష్యా ఇంధన సరఫరా ఇప్పటికీ కీలకంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం.2024లో అమెరికా రష్యన్ యురేనియం దిగుమతులపై ఆంక్షలు విధించింది. అయితే దేశీయ అణు రియాక్టర్లకు ప్రత్యామ్నాయం దొరకని పరిస్థితుల్లో లేదా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే దిగుమతులకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంచింది. ఈ మినహాయింపులు 2028 జనవరి 1 వరకు మాత్రమే కొనసాగుతాయి.అమెరికా అణు రంగానికి రష్యా యురేనియం ఎంత ముఖ్యమో తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2025లో అమెరికా పౌర అణు విద్యుత్ రియాక్టర్ల నిర్వాహకులు కొనుగోలు చేసిన ఎన్‌రిచ్‌మెంట్ సేవల్లో రష్యా వాటా 26 శాతంగా ఉంది. అమెరికా వాటా 23 శాతం కాగా.. ఫ్రాన్స్ 18 శాతం, బ్రిటన్ 14 శాతం, నెదర్లాండ్స్ 8 శాతం అందించాయి. అందుకే రష్యాతో అణు ఇంధన సంబంధాలను ఒక్కసారిగా తెంచుకోవడం అమెరికాకు అంత సులభం కాదు. ఒకవైపు రష్యాపై ఆర్థిక ఒత్తిడి పెంచుతూనే.. మరోవైపు తమ అణు విద్యుత్ వ్యవస్థకు ఇంధన కొరత రాకుండా అమెరికా ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తోంది.ఇదే సమయంలో భారత్‌పై మాత్రం రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో ఒత్తిడి పెరుగుతోంది. కొత్త చట్టం కింద ట్రంప్ 100 శాతం వరకు టారిఫ్ విధించే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి అలాంటి కొత్త 100 శాతం సుంకం భారత్‌పై విధించలేదు.



ఏపీలో కొలువుల జాతర..
మరో నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. ఏపీ ఫైర్ సర్వీసెస్ (అగ్నిమాపక) శాఖలో 147 డ్రైవర్ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీకి రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రాథమిక ప్రకటనను జారీ చేసింది. అయితే ఈసారి నియామక విధానంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో కేవలం ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ (ఆధారంగా మాత్రమే ఈ ఎంపికలు జరగగా, ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్ తో పాటు రాత పరీక్షను కూడా తప్పనిసరి చేస్తూ నిబంధనలు సవరించారు.దరఖాస్తుల స్వీకరణ తేదీలు, అర్హతలు, వయోపరిమితి మరియు రాతపరీక్షల విధానంతో కూడిన సమగ్ర నోటిఫికేషన్ షెడ్యూల్‌ను ఎస్ఎల్‌పీఆర్‌బీ త్వరలోనే అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేయనుంది. రాష్ట్రంలో ఇప్పటికే ఏపీపీఎస్సీ ద్వారా 892 ఖాళీలకు, పోలీస్ శాఖలో 2,050 ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు వెలువడగా... తాజాగా అగ్నిమాపక శాఖలో మరిన్ని పోస్టులు తోడవడంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి.



అమెరికాలో సిక్కు ట్రక్ డ్రైవర్‌పై కిరాతక దాడి..
17 సార్లు కత్తితో పొడిచిన అపరిచిత వ్యక్తి

అమెరికాలోని సౌత్ వైయోమింగ్ రెస్ట్ ఏరియాలో తీవ్ర దారుణం చోటుచేసుకుంది. పెన్సిల్వేనియా వైపు వెళ్తున్న ఓ సిక్కు ట్రక్ డ్రైవర్‌పై (సింగ్) అపరిచిత వ్యక్తి హఠాత్తుగా విరుచుకుపడి, కత్తితో తీవ్రంగా గాయపరిచాడు. వాష్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో వెనుక నుంచి వచ్చిన దుండగుడు, ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా దాడి చేసి మెడ, ఛాతీ, పక్కటెముకలపై ఏకంగా 17 సార్లు కత్తితో పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో బయటకు వచ్చి కుప్పకూలిన ఆయనను స్థానికంగా ఉన్న ఒక హిస్పానిక్ కుటుంబం సమయస్ఫూర్తితో స్పందించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ దారుణ ఘటనపై స్పందించిన వైయోమింగ్ పోలీసులు 45 ఏళ్ల ఆంధ్రూ క్రిస్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, ఆయనపై 'తొలి స్థాయి హత్యాయత్నం' కింద కేసులు నమోదు చేశారు. అయితే ఈ దాడి వెనుక ఉన్న అసలు కారణాలు, వ్యక్తిగత కక్షలా లేదా హేట్ క్రైమా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సోషల్ మీడియాలో "మిస్టర్ సింగ్.. మా రోడ్ల పైనుంచి వెళ్లిపోండి" అంటూ సిక్కు ట్రక్ డ్రైవర్లను ఉద్దేశించి పెట్టిన వివాదాస్పద పోస్ట్ కలకలం రేపిన కొద్దిరోజుల్లోనే ఈ ఘటన జరగడం గమనార్హం.ఈ కిరాతక దాడిని భారతీయ-అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. సిక్కు, దక్షిణాసియా అమెరికన్లను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ద్వేషపూరిత ప్రచారాలు, దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రభుత్వ వర్గాలు కూడా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్, మన ప్రజాపక్షం: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం జోగులాంబ జోన్-VII డీఐజీ కార్యాలయం మరియు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డి. జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేసే విధంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం :తెలంగాణప్రజాపాలన దినోత్సవ వేడుకలు-2026 లో భాగంగా నేడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, ఆర్ఐ జగన్, సిసిఎస్ సిఐ శంకర్, ఏఓ కృష్ణయ్య, ఎస్ఐలు రమేష్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఆర్ఎస్ఐలు శివాజీ, గౌస్ పాషా, ప్రశాంత్, కళ్యాణ్, లలితతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఏడ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి: ఉదయభాను



ఉదయభాను .. 30 ఏళ్ల క్రితమే యాంకర్ గా ఒక టీవీ షోలో గలగలమని మాట్లాడుతూ ఎంతో మంది హృదయాలను దోచుకున్నారు. ఆకర్షణీయమైన రూపంతో ఆకట్టుకునే ఉదయభానుకు అప్పట్లో ఎంతోమంది అభిమానులు ఉండేవారు. ఆ తరువాత ఒక వైపున ఈవెంట్స్ .. మరో వైపున సినిమాలు చేస్తూ ఆమె బిజీ అయ్యారు. రీసెంట్ గా 'పంచనామా' అనే వెబ్ సిరీస్ తో ఆమె నిర్మాతగా మారారు. అలాంటి ఉదయభాను తన గురించిన అనేక విషయాలను 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. "నాకు నా ప్రొఫెషన్ అంటే చాలా ఇష్టం. అందువలన ఆ పనికి సంబంధించిన విషయాలను నేను సమస్యలుగా అనుకోను. నాకు సంబంధించిన వర్క్ విషయంలో నేను ఎప్పుడూ బద్ధకించలేదు .. ఎక్కడా ఆలస్యం చేయలేదు. కానీ నాకు డిసిప్లిన్ లేదనే పుకారు పుట్టించారు. అంతే కాదు ఒక ఈవెంట్ కి గానీ .. ఒక షోకి గాని నేను పెద్ద మొత్తంలో తీసుకుంటానని ప్రచారం చేస్తూ, అవకాశాలు నా వరకూ రాకుండా చేశారు. అలాంటివి విన్నప్పుడు నాకు చాలా బాధ కలుగుతుంది" అని అన్నారు. "నేను ఎప్పుడూ చాలా యాక్టివ్ గా ఉంటాను. కానీ నేను చాలా 'డల్' అయ్యాననే విషయాన్ని నలుగురికి తెలిసేలా చేయడానికి కొంతమంది ప్రయత్నించడం నా ముందే జరిగింది. ఇక్కడ ఎవరో మన గురించి ఒక మాట చెబితే నమ్మేస్తారే తప్ప, నేరుగా మనలను అడగరు .. అసలు విషయమేమిటనేది తెలుసుకోరు. కొన్ని షోస్ విషయంలో నన్ను పక్కన పెట్టినప్పుడు కార్లోనే కూర్చుని ఏడ్చిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఎవరెన్ని చేసినా నేను ఆగలేదు. ఎలాంటి సపోర్టు లేకుండా నిలబడగలిగినందుకు నాకు చాలా గర్వంగా ఉంది" అని అన్నారు

SPORTS

రోహిత్ టీ20 రికార్డు బద్దలు.. 30 బంతుల్లోనే అభిషేక్ శర్మ సెంచరీ



ఇంటర్నెట్ డెస్క్: అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న టీ20లో భారత స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ విజృంభించాడు. కేవలం 30 బంతుల్లో శతకాన్ని రాబట్టి రోహిత్ రికార్డును అధిగమించాడు. అత్యంత వేగవంతమైన టీ20 సెంచరీని చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. 2017లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 35 బంతుల్లో సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అంతర్జాతీయంగా వేగవంతమైన టీ20 సెంచరీల్లో ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ తొలిస్థానంలో (27 బంతుల్లో శతకం), టర్కీకి చెందిన ముహమ్మద్ ఫహద్ (29 బంతులు) రెండో స్థానంలో ఉన్నారు.ఇక పవర్ ప్లే కూడా భారత బ్యాటర్లు అఫ్గాన్ బౌలర్లకు చుక్కలు చూపించారు. తొలి ఆరు ఓవర్లలోనే అభిషేక్ శర్మ-సంజూ శాంసన్ జోడీ 100 పరుగులు రాబట్టింది. భారత టీ20 చరిత్రలో ఇదే అత్యద్భుత ప్రదర్శన. తాజా అఫ్గాన్ మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. 108 పరుగులతో అభిషేక్ శర్మ, 50 పరుగులతో సంజూ శాంసన్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. అఫ్గాన్ బౌలర్లు అజ్మతుల్లా, ఒమర్జాయ్ రెండు వికెట్లు పడగొట్టారు. అబ్దుల్లా అహ్మద్జాయ్, రషీద్ ఖాన్ చెరో వికెట్ తీశారు.

పారా షూటర్ల పతక పంట



న్యూఢిల్లీ: పారా షూటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు పతకాల పంట పండించారు. దక్షిణ కొరియాలోని చాంగ్వాన్‌లో జరిగిన ఈ మెగా టోర్నీలో ఆర్2 మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ ఎస్‌హెచ్1 ఈవెంట్‌లో మోనా అగర్వాల్, అవని లేఖార, మిల్లీ షా బృందం స్వర్ణపతకం కొల్లగొట్టింది. ఇక, ఇదే విభాగం పురుషుల టీమ్ ఈవెంట్‌లో రాకేశ్ నిడగుండి, ఆనంద కృష్ణ, స్వరరీ?పలతో కూడిన జట్టు రజతం అందుకుంది. ఇక, మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో మోనా రజతం, అవని కాంస్యం నెగ్గారు.

పాండ్యా, పంత్‌కు నిరాశ

న్యూఢిల్లీ:
పంజాబ్ ఆల్‌రౌండర్ నమన్ ధిర్, జమ్మూ పేసర్ ఆకిబ్ నబీకి తొలిసారి భారత వన్డే జట్టులో చోటు దక్కింది. స్వదేశంలో విండీస్‌తో జరిగే వన్డే, టీ20ల సిరీస్‌ల కోసం భారత జట్లను అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ బుధవారం ప్రకటించింది. అయితే, హార్దిక్ పాండ్యా, రిషభ్ పంత్‌ను వేర్వేరు కారణాలతో పరిగణనలోకి తీసుకోలేదు. భారత పర్యటనలో విండీస్ మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌లు ఆడనుంది. కాగా, ఆసియా క్రీడలకు ప్రకటించిన జట్టునే టీ20లకు దాదాపుగా ఎంపిక చేశారు. యశ్ ఠాకూర్, విప్రజ్ నిగమ్ స్థానాల్లో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ జట్టులోకి వచ్చారు. ఈ నెల 20న పాండ్యా ఫిట్‌నెస్ గురించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే, అతడు భారత్-ఎ తరఫున ఆడి మ్యాచ్ ఫిట్‌నట?సను నిరూపించుకొన్న తర్వాతనే సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకోనున్నారు. పాండ్యా గైర్హాజరీలో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్‌ను ఆసియాడ్ జట్టు నుంచి తప్పించివిండీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ, కోహ్లీ తమ స్థానాలను నిలబెట్టుకోగా.. ఇంగ్లండ్ టూర్‌కు దూరమైన రవీంద్ర జడేజాకు మళ్లీ వన్డే జట్టులోకి వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌తోపాటు ఐపీఎల్‌లో నమన్ ఆకట్టుకొనే ప్రదర్శన చేయగా.. కౌంటీ క్రికెట్‌లో సర్రే తరఫున నబీ రాణించాడు. ఇరానీ కప్‌లో రెస్టాఫ్ ఇండియా జట్టు కెప్టెన్‌గా పంత్‌ను ప్రకటించారు.

వన్డే జట్టు
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), జురెల్, నితీశ్, జడేజా, కుల్దీప్, ప్రసిద్ధ్, గుర్నూర్ బ్రార్, సిరాజ్, ఆకిబ్ నబీ, జైస్వాల్, నమన్ ధిర్.

టీ20 జట్టు
శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ (వికెట్ కీపర్), శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివం దూబే, కుల్దీప్, అక్షర్, వాషింగ్టన్, బిష్ణోయ్, నితీశ్, అర్ష్‌దీప్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్.

విండీస్‌తో మ్యాచ్‌ల షెడ్యూల్
ఈ నెల 27 తొలి వన్డే తిరువనంతపురం
ఈ నెల 30 రెండో వన్డే గువాహటి
అక్టోబరు 3 మూడో వన్డే న్యూ చండీగఢ్
అక్టోబరు 6 తొలి టీ20 లఖ్‌నవూ
9 రెండో టీ20 రాంచీ
11 మూడో టీ20 ఇండోర్
14 నాలుగో టీ20 హైదరాబాద్
17 ఐదో టీ20 బెంగళూరు

